తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | గురువారం | 28 - 05 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 1

## రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం..

# ఎమ్మెల్యే సామేల్ అసమర్ధతకు నిదర్శనం

## ప్రతిపక్ష నాయకునిలా నిరాహార దీక్ష చేస్తాననడం సిగ్గుచేటు

## ❑ మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు-రాజన్నగూడెం డబుల్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి రెండున్న రేళ్లవుతున్నా పూర్తి చేయించకపోవడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అసమర్ధతకు నిదర్శనమని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరు నుంచి రాజన్నగూడెం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను జూన్ 5వ వరకు పూర్తి చేయకపోతే నిరాహార దీక్ష చేస్తాననడం ఎమ్మెల్యే చేతగాని తనానికి, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి ప్రతిపక్ష నాయకుడిలా నిరాహార దీక్ష చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఎమ్మెల్యే మాట వినకపోవడం చూస్తుంటే అన్ని శాఖల అధికారుల్లోనూ ఇదే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు రిపోర్టర్ల సమక్షంలో ఫోన్ చేయడమంటే ప్రజలను మభ్యపెట్టడమే తప్ప రోడ్డు పనులను పూర్తి చేయించడంలో చిత్తశుద్ది కనిపించడం లేదన్నారు. రోడ్డు పనులు చేయడంలో ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు కాంట్రాక్టర్లు మారడం వెనక ఉన్న ఆంతర్యమేమిటో చెప్పాలన్నారు. ఎండా కాలంలో రోడ్డు పనులు పూర్తి చేయకుండా వానాకాలంలో పనులు చేయకుంటే ఎమ్మెల్యే నిరాహార దీక్ష చేస్తే ఏం ఉపయోగమన్నారు. మూడు నెలలుగా రైతులు ధాన్యం రాశుల వద్ద పడిగాపులు పడుతున్నా ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే సామేల్ ప్రభుత్వం వెంటనే రైతుల ధాన్యం కొనాలని కూడా దీక్ష చేస్తే రైతులకు మేలు చేసినవార వుతారన్నారు. రైతులను, ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలన్నారు. రెండున్నర సంవత్సరాలుగా చెబుతున్న మాయమాటలకు స్వస్తి పలికి మోత్కూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.



- ❑ కాంట్రాక్టర్లు మారడం వెనక ఉన్న ఆంతర్యమేమిటో ఎమ్మెల్యే చెప్పాలి
- ❑ ప్రభుత్వం వడ్లు కొనాలని కూడా ఎమ్మెల్యే దీక్ష చేయాలి
- ❑ మాయమాటలు, మభ్యపెట్టడం మానుకుని అభివృద్ధి చేయాలి